ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.12.2024 సమయం. 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నల్గొండలోని దామరచర్లలో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ రెండవ యూనిట్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు.

2. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

3. గడిచిన ఏడాది కాలంలో తమ ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

4. హైదరాబాద్ నగర శివారులో జరిగిన రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మరణించారు.

……………………………………….

**POWER STATION:**

నల్గొండ జిల్లా దామరచర్లలో ఎనిమిది వందల మెగావాట్ల యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం రెండవ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. ఈ మధ్యాహ్నం నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లం చేరుకుని, అక్కడ ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి చేరుకుంటారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రూపకల్పన చేసిన ఈ ప్రాజెక్టును అనేక దశలలో పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే రెండు దశలు పూర్తి కాగా, మిగిలిన దశలు 2025 మే నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ అల్ట్రా మెగా విద్యుత్ కర్మాగారం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే ఐదు యూనిట్లకు గాను మొత్తం నాలుగు వేల మెగావాట్ల మేరకు విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, తెలంగాణ ఇంధన మౌలిక సదుపాయాలను పటిష్టం చేయడంలో కీలక పాత్ర పోషస్తుందని భావిస్తున్నారు. ప్రత్యక్షంగా 2వేల మందికి పరోక్షంగా 2వేల మందికి విద్యుత్ కర్మాగారం ద్వారా ఉపాధి అందనుంది. జెన్కో ఇప్పటికే వంద శాతం కోల్ లింక్ కోసం వార్షికంగా 14 మిలియన్ టన్నుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలాగా సింగరేణి కాలరీస్ కంపెనీతో ఒక ఒప్పందంపై సంతకాలు చేసింది. Desk

**CM- NALGONDA**

ఇలా ఉండగా ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. మధ్యాహ్నం రెండున్నరకు బ్రాహ్మణ వెల్లంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారని. తర్వాత యాదాద్రి విద్యుత్ కేంద్రం రెండో యూనిట్ ప్రారంభించి, సాయంత్రం నల్లగొండకు చేరుకుంటారని, ఆమె తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల, స్కిల్ డెవలపమెంట్ సెంటర్ ప్రారంభిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పీటీసీ, నల్లగొండ.

**DIL RAJU**

సినీ నిర్మాత దిల్ రాజు (వెంకట రమణారెడ్డి) ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. తెలుగు సహా వివిధ భాషల్లో ఆయన చిత్రాలు నిర్మించారు. సినిమాల పంపిణీదారుడిగా వృత్తిని ప్రారంభించిన దిల్ రాజు ప్రస్తుతం నిర్మాతగా కొనసాగుతున్నారు. Desk

**TB**

దేశంలో క్షయ వ్యాధి నిరోధక ఔషధాల కొరత ఏర్పడిందన్న ప్రచారాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖండించింది. ఈ నెల ఆరో తేది నాటికి 2 నెలలకు పైగా సరిపడ నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. మందుల సరఫరా కోసం సకాలంలో చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసింది. కాగా, క్షయ కట్టడే లక్ష్యంగా జాతీయ స్థాయిలో క్షయవ్యాధి నిర్మూలన ప్రచార కార్యక్రమాన్నికేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ రోజు ప్రారంభిస్తున్నారు. NSD

**AUTO BANDH**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఆటోల బంద్ కు పిలుపునిచ్చిన ఆటోల జేఏసీ దానిని తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించింది. ప్రజా పాలన విజయోత్సవాలు ముగిసిన వెంటనే తమ పరిష్కారిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇవ్వడంతో బంద్ నిర్ణయాన్ని విరమించుకున్నట్లు తెలియజేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో తమ గిరాకీ పోయి, ఉపాధి దెబ్బతిన్నదని, దానికి నష్ట పరిహారంగా ఆటో డ్రైవర్లకు ఏటా 15 వేల రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ... జేయేసీ నేతలు ఈ బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. Desk

**GURUKALA**

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ ఈ నెల 18న జారీ అవు తుంది. వచ్చే ఫిబ్రవరి 18న రాతా పరీక్ష నిర్వహిస్తారు. జూన్ 12లోగా ప్రవేశల ప్రక్రియ పూర్తవుతుందని గురుకుల సొసైటీ కార్యదర్శి ఎ.వర్షిణి తెలిపారు. Desk

**MLA SHANKAR**

వెలమ సామాజికవర్గాన్ని ఉద్దేశిస్తూ తాను చేసిన వాఖ్యాలను వెనక్కి తీసుకుంటున్నట్లు షాద్ నగర్ శాసన సభ్యుడు వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ రోజు ఆయన మీడియాతో

మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కుటుంబాన్ని విమర్శించే సందర్భంలో పొరపాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. Desk

**YADADRI ACCIDENT**

రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో నగర శివారుల్లో ఈ రోజు ఏడుగురు మరణించారు. యాదాద్రి, జిల్లా భూదాన్ పోచంపల్లి  మండలం  జలాల్ పూర్ వద్ద ఈ తెల్లవారుజామున కారు చెరువులోకి దూసుకుపోయిన ఘటనలో ఐదుగురు యువకులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో యువకుడు ప్రాణాలతో బయటపడ్డారు. వీరంతా హైదరాబాద్ ఎల్బీ నగర్ నుంచి వలిగొండకు విహారయాత్రకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాగా,  మేడ్చల్ మల్కాజ్ గిరి లో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు  గుండ్లపోచంపల్లి వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అక్కడికక్కడే మరణించారు. PTC, Bhongir & Desk

**సర్వ శిక్ష అభియాన్**

సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను క్రమబద్దీకరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. రిలే దీక్షలో  భాగంగా రెండో రోజు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. అధికారంలోకి  వచ్చిన 100 రోజుల్లో తమ సమస్య పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, సంవత్సరమైనా నిర్ణయం తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్, పిటిసి

**JUPALLY MINISTER**

రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. పర్యాటక ప్రచారంలో భాగంగా మంత్రి కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ కు పూర్వ వైభవం

తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర ప్రాచీన కట్టడాల పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, నీటి పారుదల శాఖ, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. **పీటీసీ, సిరిసిల్లా**

**ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి**

ఈసారి గొప్ప ఆధ్యాత్మిక శోభ, మెరుగైన డిజిటల్ సౌకర్యాలతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహాకుంభమేళాను నిర్వహిస్తోందని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య అన్నారు. అలహాబాద్ మహాకుంభమేళా నేపథ్యంలో ఆయన అన్ని రాష్ట్రాలకు ఆహ్వానాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే ఏడాది జనవరి 13న ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కుంభమేళా కొనసాగుతుందని చెప్పారు. ప్రయాగ్ రాజ్ గంగా, యమున, సరస్వతి సంగమని, మొదటి స్నానం జనవరి 13తో ప్రారంభమై చివరి స్నానం ఫిబ్రవరి 26న పూర్తవుతుందన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్, రివర్ ఫ్రంట్ సహా 44 ఘాట్‌లలో ఫ్లవర్ షవర్ నిర్వహిస్తామని చెప్పారు. అంతకముందు ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి, కుంభమేళకు రావాలని ఆహ్వానించారు. SDP

**సింగరేణి**

సింగరేణి గనుల సంస్థలో పని చేస్తూ 2016 - 2018 మధ్య కాలంలో పదవి విరమణ చేసిన కార్మికులకు గ్రాట్యుటీగా 20 లక్షలు 10 శాతం వడ్డీతో చెల్లించేలా గ్రాట్యుటీ కంట్రోల్ అథారిటీ ఆదేశాలు జారీ చేసిందని HMS యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఒక ప్రకటన లో తెలిపారు. HMS యూనియన్ పోరాట ఫలితంగా కార్మికులకు ఈ లబ్ది జరిగిందని, కార్మికుల సమస్యలపై HMS పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పీటీసీ, మంచిర్యాల

**PONNAM**

గడిచిన ఏడాది కాలంలో తమ ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం నేటితో ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈ సంవత్సర కాలంలో రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయిలకే గ్యాస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందింస్తున్నమన్నారు. వీటితో పాటు ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాల భర్తీ చేశామని పేర్కొన్నారు. SDP

**ఆసిఫాబాద్- పులి**

పులుల సంచారాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ... వాటి కదలికల పై ప్రజలను అప్రమత్తం చేయాలని పిసిసిఎఫ్ రాష్ట్ర అటవీ సంరక్షణ ముఖ్య అధికారి డోబ్రియల్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఈ రోజు, పులి సంచరించిన మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం వాంకిడి మండలం పరిధిలో జిల్లా అటవీ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అటవీ ప్రాంతానికి వెళ్లకుండా చూడాలని సూచించారు. అనంతరం అక్కడినుండి కాగజ్ నగర్ బయల్దేరి వెళ్లారు. పీటీసీ, ఆసిఫాబాద్

**ఇందిరా మహిళా శక్తి పథకం BYTE**

మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి మహిళా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మహిళాసంఘాల అభివృద్ధిలో జగిత్యాల జిల్లా ముందు వరుసలో ఉంది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా - ధర్మపురి లో ఇందిరా మహిళా శక్తి, క్యాంటిన్ లబ్ధిదారు ప్రవళ్లిక మా ఆకాశవాణి ప్రతినిధి, మహదేవ్ తో మాట్లాడుతూ...

**(BYTE)**

పీటీసీ, జగిత్యాల

**పొన్నం ఆహ్వానాలు**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా, ఎల్లుండి జరగబోయే రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని  గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను సంక్షేమ శాక మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఈ ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ ని కలిసి, ఆహ్వాన పత్రం అందజేశారు.  అనంతరం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి, ఆహ్వానించారు. కాగా, ఇదే ఆహ్వాన విషయమై మధ్యాహ్నం రెండు గంటలకు ఎర్రవల్లిలోని ఫామౌజ్ లో మాజీముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావును కూడా పొన్నం ప్రభాకర్ కవలనున్నారు.     డెస్క్